## అదిష్టానం నిర్ణయం మేరకే కన్వీనర్ మార్పు



**కలువాయి మార్చి 3 ప్రభాతవార్త :** తెలుగుదేశం అధిష్టానం నిర్ణయం మేరకే మండల కన్వీనర్‌గా చల్లా రఘురామిరెడ్డి ని నియమించడం జరిగిందని మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లునాయుడు పేర్కొన్నారు. సోమవారం జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తు మంగళవారం టిడిపి కార్యాలయం నందు టిడిపి మండల కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి ఆద్వర్యంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అక్రమ ఇసుక రవాణాను నిర్వహించే క్రమంలో రఘురామిరెడ్డిని మండల కన్వీనర్‌గా నియమించారని అనీల్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా రఘురామిరెడ్డిని నియమించడం జరిగిందనిమాజీ కన్వీనర్ వెంకటేశ్వర్లునాయుడు అన్నారు. కురుగొండ్ల ఆధ్వర్యంలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మండల పార్టీలో ఎటువంటి విబేదాలు లేవని ఆయన అన్నారు. రఘురామిరెడ్డి మాట్లాడుతు ఇసుక దందా కోసం నన్ను మండల కన్వీనర్‌గా నియమించారని అనీల్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని నేను ఏమిటో నాకార్యరెక్టర్ ఏమిటో ఈ సమాజంలో ఒక నాయకుడుగా ఎలా వచ్చానో మీ అందరికి తెలుసునని తెలిసి కూడా ఇలా మాట్లాడడం పదవి కోసం దిగజారి పోయే వ్యక్తిత్వం రఘురామిరెడ్డిది కాదని ఆయన స్పష్టం చేశారు. మండల అభివృద్ధికి మాపార్టీ నాయకులు కార్యకర్తలు కురుగొండ్ల రామకృష్ణ ఆద్వర్యంలో ముం దుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు జగదల్‌నాయుడు, నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, సోమయ్య, హరిబాబు, చంద్రమౌళి, గిరిబాబు, మల్లికార్జునయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిసిపల్లి పొగాకు బోర్డు వేలం



**మర్రిపాడు మార్చి 3 ప్రభాతవార్త :** డిసిపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అదికారిగా జి సునీల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొండేపి వేలం నిర్వహణ అధికారిగా పనిచేస్తు బదిలిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆయన రైతులతో సమావేశం అయ్యారు. తాను నిత్యం రైతులకు అందుబాటులో ఉంటానని రైతులకు ఎ అవసరం వచ్చినా నేరుగా తనతో మాట్లాడవచ్చునని అన్నారు. రైతులకు లబ్ది చూకూరేందుకు తాను సాయిశక్తులు కృషి చేస్తానని సునీల్‌కుమార్ తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న వేలం ప్రక్రియను సజావుగా జరిగేలా సహకరించాలని ఆయన రైతులను కోరారు. వేలం నిర్వహణ అధికారి సునీల్‌కుమార్‌ను డిసిపల్లి పొగాకు రైతు సంఘం అద్యక్షులు మరియు రైతు నాయకులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో స్దానిక రైతు సంఘం అద్యక్షులు గాలి నరసపనాయుడు, బి.వెంకట నారాయణరెడ్డి, బాల వెంగలరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కొల్లి శ్రీహరి నాయుడు రైతులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనికదాడులను ఖండిద్దాం

**కావలి, మార్చి03ప్రభాతవార్త :** అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సైనిక దాడి జరిపి ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖోమేనీని హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎల్. శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్‌పై జరిపిన వైమానిక, క్షిపణి దాడులలో వందలాది మంది సాధారణ ప్రజలు, మహిళలు, పలిల్లలు తీవ్రంగా గాయపడి మరణించారని తెలియజేశారు. కొద్ది వారాల క్రితం వెనిజూలా దేశంపై అమెరికా దాడి చేసి దేశాధ్యక్షు డిని, ఆయన భార్యని బందించి తెచ్చారన్నారు. వెనిజూలా వనరులై తనదే పెత్తనం అన్నట్లు ట్రంప్ ప్రకటించి తలి ఎత్తి నిలబడితే ఏ దేశానికైనా ఇదే గతి అంటూ భయపెడుతున్నారన్నారు. యుద్ధోన్మాద దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతిని కోరుకునే ప్రజాస్వామ్య శక్తులందరూ ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. కానీ భారత ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో సంభందాలు కోనసాగిస్తూ ఈ హత్యాకాంతను ఖండించకుండా మౌనం వహిస్తుందన్నారు. దశాబ్దాలుగా మిత్రదేశంఠ వున్న ఇరాన్ ప్రజల గురించి ఆలోచించకుండా ఖమైనీ మనదేశ అంతరంగిక విషయల్లో జోక్యం చేసుకున్నాడని కుంటి సాకులు వార్తలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లోని సహజ వనరులపై, సంపదలపై ఆధిపత్యం కోసం సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ దాడులను యుద్ధాలను తీవ్రంగా వ్యతిరేకించి ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలుద్దాం అని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## మహిళా సాదికారిక వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం



**నెల్లూరు క్రైమ్, మార్చి 3, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మహిళా సాదికారిక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు పోలీసు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఏఆర్ డీఎస్పీ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 47 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ మాట్లాడుతూ రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. వారం పాటు జరిగే ఈ ఉమెన్ ఎంపవర్మెంట్ వీక్‌లో భాగంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద బుధవారం ఉదయం మెడికల్ క్యాంపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వాకటి విజయకుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ చామర్తి జనార్ధనరాజు, కోఆర్డినేటర్ బయ్యా ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. వరప్రసాద్, దర్గామిట్ట సీఐ కళ్యాణ్ రాజు, ఎస్‌బి2 సీఐ శ్రీనివాస్ రెడ్డి, కమాండ్ కంట్రోల్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, ఆర్ఐ హోమ్ గార్డ్స్ పొలు రాజు, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ మదిపాటి ప్రసాద్ రావు, రెడ్ క్రాస్ వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఉత్సాహంగా హోలీ వేడుకలు



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పరిధిలోని గ్రామాలలో పల్లెవాడల రంగుల సంబరాలు చిన్నారులు యువతీ, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లు కుంటూ హోలీ సంబరాలలో మునిగితేలారు. రమ్మలహరి అందరి జీవితాలలో నింపాలని వెలుగుల కేలి హ్యాపీ హోలీ అంటూ పిల్లలు కేరింతలు కొట్టారు. హోలీ పర్వదినం సందర్భంగా పిల్లలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి గెలుపునకు సూచికగా కామ దహనంతో ప్రారంభమయ్యే హోలీ పండుగ మన అందరి జీవితాలలో కొత్త రంగులు అద్దుతుంది హోలి పండుగ సందర్భంగా బంధుమిత్రులతో సాటివారితో ఆనందం పంచుకొని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. హోలీ పండుగ సందర్భంగా అందరికి మరొకమారు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

## అక్రమ అరెస్టలను ఖండిస్తూ నిరసన




**కావలి, మార్చి03ప్రభాతవార్త :** శాంతియుతంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులను, వర్కర్లను అక్రమంగా గత రాత్రి అరెస్టలు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం కావలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు పసపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల న్యా యమైన సమస్యలను పరిష్కరించాలని వారం రోజుల నుండి దశలవారీగా పోరాటం చేస్తున్నారని చెప్పారు. శాంతియుతంగా విజయవాడలో ధర్నాచౌక్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్‌ల శిభిరాన్ని గత రాత్రి పోలీసులు కూల్చివేసి మహిళలను చూడకుండా యూనియన్ నాయకులను అరెస్ట్ చేసి సమాచారం లేకుండా ఎక్కడెక్కడో తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంగన్‌వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలు పనికి తగ్గ వేతనం, గ్రాట్యుటీ అమలు, వేసవి సెలవులు ఇంకా కోన్ని సమస్యలను పరిష్కారం కోరకు ధర్నా చేస్తున్న వాటిని పరిష్కరించకుండా అరెస్టలు చేయడం ఎమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు కె. విజయలత, యం. ప్రభావతి, వై. సావిత్రీ, లక్ష్మీ సిఐటియూ నాయకులు వై. కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, తదితరలున్నారు.

## నేడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**కొడవలూరు, మార్చి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీధర్ స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి, లక్ష్మీదేవి జన్మదిన వేడుకలు సందర్భంగా స్వామి అమ్మవార్లకు బుధవారం విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని గురుస్వాములు కుప్పాల నాగేశ్వరరావు, మన్నెం సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు వస్త్ర దానం, అన్నదానం, మజ్జిగ, అన్నప్రసాదాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని కృపా కటాక్షం పొందాలని గురు స్వాములు కోరారు.

## అంగన్‌వాడీల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతుందని అంటున్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు హెల్పర్లు ఛలో విజయవాడ ధర్నాలో పాల్గొన డానికి పోయిన కార్యకర్తలను అర్ధరాత్రి టెంట్ కింద నిద్రిస్తున్న కార్యకర్తలు, నాయకులను అక్కడి పోలీసు సిబ్బంది ఎవిని ఎక్కడికి తీసుకుపోయారో తెలియని పరిస్థితి వారిని పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వారిని విడిచిపెట్టమని విజయవాడ పోలీసులను కోరుతున్నారు. ఓటమి ప్రభుత్వం ఉట్టి హామీలు ఇచ్చి వారి నిర్భదించడం చాలా బాధాకరమని సీఐటీయు నాయకులు దిగ్బందించడం చాలా బాధాకరమని సీఐటీయు నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం చాలా దారుణం అని కార్యకర్తలు వాపోయారు. ఛలో విజయవాడ పైన కార్యకర్తలకు వారి కుటుంబాలు వారికి ఏమి జరుగుతుందోనని భయంతో బిక్కుబిక్కుమంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారికి వేతనాలు పెంచాలని కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## జన్మదినం సందర్భంగా పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



**కావలి, మార్చి03ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన వల్లేరి శ్రీనివాస రావు, అనుషా దంపతుల కుమారుడు వల్లేరి హశ్విన్ నందు మూడవ జన్మదినం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోపలు ప్రాంతాలలో దివ్యాంగులకు, వృద్ధులకు, నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సయంఉక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వల్లేరి హశ్విన్ పుట్టిన రోజు సందర్భంగా ఆడంబరాలకు దూరంగా పోయి వృధా ఖర్చులు చేయకుండా దివ్యాంగులకు స్వయంగా వారి ఇండ్లకే విళ్ళి నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయాలు, పంపిణీ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. శ్రీనివాసరావు సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక సందర్భాఆలలో పేదలకు అన్నదానం, నూతన వస్త్రాలు ఇచ్చి దాతృత్వం చాటుకున్నారని తెలిపారు. వల్లేరి హశ్విన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో దాతలు వల్లేరి శ్రీనివాసరావు అనూషా, వల్లేరి హశ్విన్, జిష్ణునందన్, వల్లేరి విజయలక్ష్మీ తదిత రులు పాల్గోన్నారు.

## ఇరాన్‌పై సామ్రాజ్యవాద మరణకాండను ఆపాలి



**కావలి, మార్చి03ప్రభాతవార్త :** ఇరాన్‌పై సామ్రాజ్యవాద మరణకాండను ఆపాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిపిఐ కోరడంజరిగింది. ఇరాన్‌పై అమెరికా ఇజ్ర యిల్ దాడులు దురాక్రమణ చేయడాన్ని ఖండిస్తూ మంగళవారంఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిపిఐ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు బిళ్ళ పురుషోత్తం, మండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాల కోసం కుటిల కుంటి సాకులతో ఆమెరికా ఇజ్రాయిల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ అధినేత ఆయతుల్లా అలీ ఖమేని మరణించారని పశ్చిమాసియా రణరంగంగా మారిందని తెలియజేశారు. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తూ అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సామ్రాజ్యవాద శక్తులు వ్యవహరించడం ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారిందని తెలియజేశారు. యుద్ధాలను సృష్టిస్తూ ప్రపంచ అశాంతికి ఆమెరికా కారణం అవుతుందని లక్షలాదిమంది ప్రాణాలు యుద్ధం పేరుతో బలి తీసుకుంటుందని సామ్రాజ్యవాద దురాక్రమణలు జరుగుతున్నాయని తెలియజేశారు. వెనిజూలా అధ్యక్షుడు మధురోను ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందని ఇప్పుడు ఇరాన్‌పై దాడులకు తెగబడుతున్నారని అమెరికా దేశాలలో వున్న ఖనిజ సంపదను దోచుకోవడం కోసం ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని ప్రోత్సాహిస్తున్న అమెరికా ఇజ్రాయిల్ చర్యలను ఐక్యరాజ్యసమితి తక్షణమే ఖండించి జోక్యం చేసుకోవాలని శాంతి కాముకుడినంటూ యుద్ధాలను నివారించే వాడినట్లు నీతి మాలిన మాటలు మాట్లాడడం ట్రంప్‌కు మాత్రమే చెల్లుతుందని తెలిపారు. దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించబలసిన అవసరం వుందని ప్రపంచ శాంతి కాముకులందరూ ఈ దాడులను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై. ఆదినా రాయణ, టి. వెంకటేష్, రాష్ట కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య, సిపీపై నాయకులు చేవూరు కోండయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గాబాబు, హరి, శ్రీలక్ష్మీ, ప్రభావతి, శ్రీను, పుల్ల అదినారాయణ బోయసు తదితరులున్నారు.

## చంద్రబాబుకి దేవుడంటే భక్తి,భయం,రెండూ లేవు కాకాణి

**- టీటీడీ పవిత్రతను తాకట్టు పెట్టిన చంద్రబాబు**
**- ఆలయ ప్రతిష్టను దిగజార్చిన బీఆర్ నాయుడు**
**- బీఆర్ నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలి – మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్**



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త :** చంద్రబాబుకి దేవుడంటే భక్తి, భయం, రెండూ లేవని టీటీడీ పవిత్రతను తాకట్టు పెట్టిన చంద్రబాబు అని, బీఆర్ నాయుడు ఆలయ ప్రతిష్టను దిగజార్చాడని, స్త్రీ లోలుడని తెలిసినా చైర్మన్ పదవి ఎలా ఇచ్చారని బీఆర్ నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటున్నాడని అన్నారు. నెయ్యి కొనుగోళ్లలో హెరిటేజ్ బినామీల దోపిడీ చేసి రూ. 658 అడ్డగోలుగా చంద్రబాబు కట్టబెట్టాడని, టీటీడీని రాజకీయ అడ్డాగా ప్రభుత్వం మార్చిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమలలో వరుస అపచారాలతో స్వామి వారి పవిత్రతను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుమల కొండపై మద్యం, రీల్స్, ఫోటో షూట్లు వంటి నిషిద్ధ కార్యకలాపాలు పెరిగిపోయాయని, భక్తుల రక్షణపై పాలకమండలికి నియంత్రణ కరువైందని కాకాణి ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ చైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తికి నిష్కళంకమైన వ్యక్తిత్వం ఉండాలి, కానీ, ప్రస్తుతం బీఆర్ నాయుడు చుట్టూ తిరుగుతున్న అసభ్యకర వీడియోలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయిని ఆక్షేపించారు. ఏ ఐ ద్వారా ఆ వీడియోలు ఒరిజనల్ అని తేలినా, చంద్రబాబు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అని మండిపడ్డారు. ఆలయ పవిత్రతను కాపాడటానికి బీఆర్ నాయుడిని తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని లేదా ఆయనతో రాజీనామా చేయించాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...కూటమి పాలనలో తిరుమలలో అనేక వరుస దుర్ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. భక్తుల విశ్వాసాలను, ఆకాంక్షలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాలకమండలి అనేక తప్పిదాలకు పాల్పడుతుంది. వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. అత్యంత భక్తితో పుణ్యదర్శనానికి వచ్చిన భక్తులు ఏకంగా ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. వీటికి తోడు తిరుమలలోనే మద్యపానం, రీల్స్, ఫోటో షూట్‌లు వంటి వరుస అపచారాలు, నిషిద్ధ కార్యకలాపాలు జరుగుతున్నా, వాటిపై నియంత్రణ కరువైంది. వీటికి తోడు కూటమి ప్రభుత్వం లడ్డూ ప్రసాదంపై అడ్డగోలు ఆరోపణలు చేసి స్వామి వారి ప్రతిష్టను మరింత మసకబార్చే ప్రయత్నం చేసింది.

**- ఆలయ ప్రతిష్టను మసకబార్చిన బీ ఆర్ నాయుడు.** తిరుమలలో జరిగే అన్ని కార్యకలాపాలకు పాలకమండలి చైర్మన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆయన కనుసన్నల్లో పరిపాలన జరుగుతుంది. అంత పవిత్రమైన ఆలయ నిర్వహణ చేయాల్సిన వ్యక్తికి నిష్కళంకమైన వ్యక్తిత్వం, అచంచలమైన భక్తి ఉండాలి. భక్తుల మనోభావాలను కాపాడాల్సిన చిత్తశుద్ధి కూడా ఉండాలి. అలాంటి ప్రతిష్టను దిగజార్చేలా సీఎం చంద్రబాబు ఆ స్థానాన్ని రాజకీయ వేదికగా మార్చడాన్ని భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు వీడియోలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి. ఇవన్నీ చూసిన తర్వాత పవిత్రమైన టీటీడి నిర్వహణకు సీఎం చంద్రబాబు ఇలాంటి వ్యక్తిని నియమించాడా? అని భక్తులు కలత చెందుతున్నారు. బీఆర్ నాయుడు తన మీద విడుదలైన వీడియోల్ డీఫ్ ఫేక్ అని చెప్పాడు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అవి ఒరిజనల్ వీడియోలే అని నిర్ణారణ అయింది. అప్పుడు వివరణ ఇవ్వడానికి ప్రయత్నిస్తూ తాను 30 ఏళ్లుగా ఆ మహిళ కుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పుకొచ్చాడు. కానీ 2024 ఎన్నికలకు ముందే ఆ మహిళ చంద్రబాబుకు లేఖ రాస్తూ... మాజీ సీఎం, కాబోయే సీఎం అని సంబోధించింది. అదే టైంలో బీ ఆర్ నాయుడు ఎలాంటి వ్యక్తో, ఎంత దారుణమైన స్త్రీ లోలుడో లెటర్‌లో ఫిర్యాదు చేసింది. బీ ఆర్ నాయుడు రాజ్యసభ సభ్యత్వమో, టీటీడీ చైర్మన్ పదవో ఆశిస్తున్నాడు. ఆయన మహిళలను విపరీతంగా వేధిస్తాడు. మీరే నాకు న్యాయం చేయండి అని లేఖ రాసింది. అలాంటప్పుడు టీటీడీ పవిత్రతను దృష్టిలో పెట్టుకుని అలాంటి ఆరోపణలు వచ్చిన పేరు కూడా చైర్మన్ పదవికి పరిగణలోకి తీసుకోరు.

**- ముందే తెలిసినా ఎలా నియమిస్తారు?**

కానీ బాధిత మహిళ తాను చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్, లోకేష్‌లకు కూడా లేఖ రాసినా మీరు స్పందించలేదు. దేవుడి ప్రతిష్టను కాపాడే వారికి ఆ పదవిలో నియమించాల్సింది పోయి ఇన్ని రకాల ఆరోపణలు ఉన్నా కేవలం బీ ఆర్ నాయుడు మీకు మీడియా ద్వారా వంతపాడాడు అన్న స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరుస్తూ టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఇది ముమ్మాటికీ దురదృష్టకరం. దేవుడు మీద నిజంగా భక్తి ఉంటే ఇలాంటి ఆరోపణలు వచ్చిన వ్యక్తిని ఏ విధంగా ఆ పదవిలో కూర్చోబెడతారు మీ నియామకం ద్వారా మీకు స్వామి అంటే భయం, భక్తితో పాటు నిష్ట కూడా లేదని స్పష్టమైంది అని ప్రశ్నించారు. వైయస్ జగన్‌కు మీకు ఇదే తేడా అని అన్నారు. మరలా తన ఉదంతాన్ని సమర్ధించుకోవడానికి నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఆ వీడియోలో ఏం తప్పు ఉందని మాట్లాడుతుంటే ఇంతకన్నా సిగ్గు చేటు మరొకటి ఉండదు చంద్రబాబూ అంటే నీతులు ఎదుటివారికి చెప్పడానికే తప్ప మీరు ఆచరించరు అని అర్ధం అవుతుంది. మీ మీడియా ద్వారా ప్రపంచానికి నీతులు చెబుతారే తప్ప మీరు మాత్రం వాటిని ఆచరించరు అన్నది. కూడా బీ ఆర్ నాయుడు చేష్టలు ద్వారా తెలుస్తుంది. గతంలో ఎస్వీ బీసీ చైర్మన్ పై ఒక ఆడియో విడుదలైతే, తక్షణమే అప్పటి సీఎం వైయస్ జగన్ ఆయన్ను రాజీనామా చేయించారు. కేవలం స్వామి వారి ప్రతిష్ఠ మసకబారకూడదని, స్వామి వారి సేవలో ఉన్న వ్యక్తులు నిష్టతో ఉండాలని ఆ పదవి నుంచి తొలగించారు. మీకు ఆ నిబద్ధత లేదు, నీతి లేదు. జరిగిన ఘటనపై విచారణ చేయలేదు సరికదా, ఆ ఘటనను సమర్ధిస్తూ మిమ్మల్ని ప్రశ్నించేవారిదే తప్పు అన్నట్టు వ్యవహరించడం క్షమించరాని నేరం. మీ అనుభవం అనేక ఆనర్ధాలకు దారి తీస్తుందన్న విషయం గుర్తుంచుకొండి చంద్రబాబూ. మరలా తన ఉదంతాన్ని సమర్ధించుకోవడానికి నిస్సిగ్గగా వ్యవహరిస్తున్నారు. ఆ వీడియోలో ఏం తప్పు ఉందని మాట్లాడుతుంటే. ఇంతకన్నా సిగ్గు చేటు మరొకటి ఉండదు చంద్రబాబూ. అంటే నీతులు ఎదుటివారికి చెప్పడానికే తప్ప మీరు ఆచరించరు అని అర్ధం అవుతుంది. మీ మీడియా ద్వారా ప్రపంచానికి నీతులు చెబుతారే తప్ప.. మీరు మాత్రం వాటిని ఆచరించరు అన్నది కూడా బీ ఆర్ నాయుడు చేష్టలు ద్వారా తెలుస్తుంది. గతంలో ఎస్వీ బీసీ చైర్మన్ పై ఒక ఆడియో విడుదలైతే తక్షణమే అప్పటి సీఎం వైయస్. జగన్ ఆయన్ను రాజీనామా చేయించారు. కేవలం స్వామి వారి ప్రతిష్ఠ మసకబారకూడదని, స్వామి వారి సేవలో ఉన్న వ్యక్తులు నిష్టతో ఉండాలని ఆ పదవి నుంచి తొలగించారు. మీకు ఆ నిబద్ధత లేదు, నీతి లేదు. జరిగిన ఘటనపై విచారణ చేయలేదు సరికదా, ఆ ఘటనను సమర్ధిస్తూ మిమ్మల్ని ప్రశ్నించేవారిదే తప్పు అన్నట్టు వ్యవహరించడం క్షమించరాని నేరం. మీ అనుభవం అనేక ఆనర్ధాలకు దారి తీస్తుందన్న విషయం గుర్తుంచుకొండి చంద్రబాబూ.

**- బీ ఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు రెండు తప్పులు.** బాధిత మహిళ తన ఆవేదనతో లేఖ రాసి పదవి ఇవ్వక ముందే ఆయన ఎలాంటి స్త్రీ లోలుడో చెబుతూ మీకు ఫిర్యాదు చేస్తే అలాంటి వ్యక్తికి పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవి ఇవ్వడం మొదటి తప్పు అయితే.... ఆధారాలతో సహా ఆయన వీడియోలు బయటపడిన తర్వాత తక్షణమే ఆయన్ను పదవి నుంచి తొలగించాల్సింది పోయి.. ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ ఆయన తరపున వకాల్తా పుచ్చుకుని, మీరు బుకాయించడం అత్యంత దుర్మార్గం. మీ చేష్టల ద్వారా స్వామి వారి పట్ల భయం, విశ్వాసం, భక్తి లేవన్న విషయం మరోసారి స్పష్టమైంది. **-ప్రతిసారీ అప్రతిష్ట మాటలే** బీ ఆర్ నాయుడు గతంలో పవిత్రమైన ఏడుకొండలు వాడు అని మనం సంబోధిస్తే ఏడు కొండల తర్వాత ఎనిమిదో కొండ చెత్త కొండ ఉందని చెత్త మాటలు మాట్లాడిన నీచుడు, భగవద్గీత లో ఏముంది దానిపై ఉమ్మేస్తున్నారు అని నీచంగా పరమ పవిత్రమైన గ్రంథం గురించి మాట్లాడిన వ్యక్తి బీ ఆర్ నాయుడు. ధర్మ పథం గురించి మానవాళికి బోధించిన గ్రంథం గురించి నోటికొచ్చినట్లు మాట్లాడ్డం దారుణం. వీడియో విడుదల చేసిన వారి గురించి మాట్లాడుతూ వారి అంతు చూస్తానని మాట్లాడుతున్నాడు. నీ సంగతి భగవంతుడే తేల్చాడు. దాని గురించి సమాధానం చెప్పకుండా.. నాకు పనీపాటా లేదా అని వ్యంగ్యంగా మాట్లాడుతున్నావు. నీ పనీ పాటా గురించి అందరికీ అర్ధం అయింది బీ ఆర్ నాయుడూ, నువ్వు చేసిన పనుల వల్ల భగవంతుడి సేవకి నువ్వు పనికిరావు, నీకా అర్హత లేదన్న విషయం స్పష్టమైంది. ఓ పనికిమాలిన ఛానెల్ ని అడ్డుపెట్టుకుని.. అబద్దపు కథనాలు ప్రసారం చేసి, బెదిరించాలని చూస్తే భయపడేవారు లేరు. మీరు ఇప్పటికే లెక్కకు మించిన పొరపాట్లు చేశారు. లడ్డూ ప్రసాదం విషయంలో సిట్ నివేదిక ద్వారా మీ తప్పులు బహిర్గతమయ్యాయి. ఒక్కొక్కటిగా మీ బాగోతాలు కదా బయటపడుతున్నాయి. నెయ్యి సరఫరా విషయంలో కూడా మీ అక్రమాలు బయటకు వస్తున్నాయి. 201419 మధ్య నెయ్యి సగటున కేజీ రూ.330 ఉంటే, ఇవాళ హెరిటేజ్‌కు చెందిన మీ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఇందాపూర్ ద్వారా రూ.658కు కేజీ నెయ్యి కొనుగోలు చేయడం ద్వారా మీ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారు. మీరు ఆకాశం మీద ఉమ్మి వేసే ప్రయత్నం చేస్తూ.. తిరిగి వైయస్. జగన్ మీద నిందవేసే ప్రయత్నం చేస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా ఆలయ పవి్ర తతను, ప్రాశస్త్యాన్ని కాపాడ్డానికి బీ ఆర్ నాయు దుని టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించడం ద్వారా, భక్తుల మనోభావాలను గౌరవించాలని కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.



## ఇంటిపన్నులు వసూలుపై ప్రత్యేక దృష్టి ఎంపిడిఓ రంతులయ్య



**బుచ్చి మార్చి 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ కమీషనర్ ,సిఈఓ, డిపిఓ ఆదేశాల మేరకు మండలంలో ప్రతి పంచాయితీలో ఇంటిపన్నులపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎంపిడిఓ రంతుల్లయ్య తెలిపారు. మండలంలోని ఇసుకపాళెం,మునులపూడి గ్రామ పంచాయితీలను సందర్శించి ఇంటి పన్నులువసూలు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు కూడా ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.ఇంటి పన్నులు చెల్లిస్తే ప్రజల ఆస్తులకు ఒక భరోసా వస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.వి రాధాకృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శులు ఎం.శ్రీలత, మేరి మరియు, పంచాయితీ సిబ్బందిపాల్గొన్నారు.

## ఆలయాలు మూసివేత



**చిల్లకూరు, మార్చి 3, ప్రభాతవార్త :** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంతో పాటు కలవకుండలో లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం మరికొన్ని ఆలయాలను మంగళవారం చంద్ర గ్రహణం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేశారు. గ్రహణం ముగిసిన అనంతరం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, పుణ్యవచనం వంటి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఆలయాలను అర్చకులు చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేశారు.

## అంగన్వాడీల పై దాడులు చేయడం బాధాకరం - సిఐటియు నాయకులు




**గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఏ.పీ. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసమై దశలవారీగా రిలే నిరాహార దీక్షలకు పిలుపునిచ్చారు. వారం రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించక పోవడంతో మార్చి రెండవ తేదీ చలో విజయవాడ కార్యక్రమంలో చేపట్టారు. విజయవాడలోనే "ధర్నా చౌక్"లో అంగన్వాడీలు ధర్నా కార్య క్రమం చేపట్టారు. విజయవాడలో అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మంగళవారం తెల్లవారు జామున అంగన్వాడీల ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి నాయకులను, కార్యకర్తలను, అరెస్టలు చేసి వివిధ ప్రాంతాలకు తరలించారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులో పాత బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి మహిళా కామ్రేడ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దొంగ దెబ్బ తీయడానికి ప్రయత్నం చేసిందని తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీలు పై పోలీసులు ఒక్కసారిగా విజయవాడలోని ధర్నా శిబిరంపై విరుచుకుపడి ఏ మాత్రం ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా అంగన్వాడి మహిళలందరినీ టెంటు నుండి బయటికి వెళ్ళగొట్టడమే కాకుండా బలవంతంగా విచక్షణ కూడా మర్చిపోయి బట్టలు చెదిరిపోతున్నా, లెక్కచేయకుండా లాఠీలతో దాడులు చేయడం చాలా దుర్మార్గమని, ధర్నాలో ఉన్న అంగన్వాడీ నాయకులు కార్యకర్తలను అరెస్టులు చేసి సుదూర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషనులకు తరలించడం చాలా దారుణమని తిరిగి జనం ఒకే చోటకు చేరకుండా టెంట్లను సైతం కూల్చి వేయడం ఈ దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోగా తన వర్గ లక్ష్యాన్ని కనపరిచిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు, ఏ.ఇంద్రావతి, బి.ఎస్. ప్రభావతి సెక్టార్ లీడర్లు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, నాయకులు బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై అర్ధరాత్రి దాడి ఖండనీయం



**తోటపల్లి గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** టిపీ గూడూరు మండలం నరుకూరులోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక మందిరంలో మంగళవారం భారత కార్మిక సంఘాల కేంద్రం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేసిన అంగన్వాడీ కార్యకర్తలపై అర్ధరాత్రి సమయంలో అమానుషంగా లాఠీ దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసి అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న మహిళలపై బలవంతపు చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ ఆ హామీలను అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనంగా రూ. 26,000 చెల్లించడంతో పాటు వారి ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న ఆశా కార్యకర్తల చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా నాయకుడు మారుబోయిన రాజా కూడా ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. అనంతరం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నరుకూరు కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా సంఘం అధ్యక్షురాలు మధుసూధనమ్మ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు మస్తానమ్మ, రేణుకమ్మ, గూడ్స్ షెడ్ ప్రతినిధులు శంకరయ్య, పరశు రామయ్య,ఆటో సంఘ ప్రతినిధులు శివ, వెంకట్, శేషయ్య తదితర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు చెంబేటి చిన్నయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతిలో ఉండగా మంగళవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి జాగ్రత్తలు తెలిపారు. అదేవిధంగా మరో టీడీపీ నాయకుడు కాసారా మోహన్‌రావు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చెంబేటి పెంచలయ్య, బత్తల రమేష్ యాదవ్, విజయ్, నరసింహరావు, మహమ్మద్, వాహిద్, రియాజ్, తదితరులు ఉన్నారు.

## సెలవు రోజు సైతం ఇంటి పన్నులు వసూళ్లు

**- కోవూరులో ఇదీ సంగతి**



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** హోలీ పండుగ సందర్భంగా మంగళవారం సెలవు రోజైనా జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు పర్యవేక్షణలో ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే ఉన్నారు. మంగళవారం సైతం కోవూరు పంచా యతీ పరిధిలో పలు ప్రాంతాల్లో పంచాయతీ కార్య దర్శి శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్లు వెళ్లి యుద్ధప్రాతిపదికన పన్నుల వసూళ్లు చేపడుతున్నారు. ఈ సందర్భంగ ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేసేలా చర్యతు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్తులు కూడా సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కళ్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి




**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** మానవుని శరీరంలో అత్యంత ప్రధాన అవయవమైన కళ్ల పట్ల నిర్లక్ష్యం చేస్తే దాని వలన జీవితమే అంధకారం అవుతుందని వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు. కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 75 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటువంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బాలికా.. భయం లేదిక

**- రాచపుండుపై టీకా అస్త్రం**



**కోట, మార్చి 3 ప్రభాతవార్త :** మహిళల్లో క్యాన్సర్ ముందస్తు నివారణకు వీలుగా తొలివిడత 14 ఏళ్లు నిండిన 15 ఏళ్ల లోపు బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సిన్ వేయ నున్నారు. జిల్లాలో 52 ప్రాథమిక, 28 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గుర్తించిన వారికి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో 0.5 ఎంఎల్ వ్యాక్సిన్ ఇంజక్షన్ రూంలో ఇవ్వనున్నారు. జిల్లాలోని మహిళల్లో బాధితుల సంఖ్య పెరుగుతుందని ఇటీవల ఎన్‌సిడి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన 4.0 సర్వేలో వెలుగులోకి వచ్చింది. రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ పలువురికి నిర్ధారణ అయింది. ఈ క్రమంలో విద్యార్థి దశ నుంచి టీకా వేయడం ద్వారా చాలా వరకు కట్టడిచేయవచ్చని భావిస్తున్నారు. టీకా వేసేందుకు బాలికల తల్లిదండ్రుల నుంచి రాతపూర్వకంగా.. లేదంటే ఓటిపి ద్వారా అనుమతి తీసుకుంటారు. బాలికల వివరాలు డిజిటల్ రికార్డులో నమోదు చేస్తారు. టీకా అనంతరం వారికి సర్టిఫికెట్ అందజేస్తారు. గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ కట్టడికి ఈ టీకా దోహదపడుతుందని చిట్టేడు ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు.

## అంగన్‌వాడీ నాయకుల అరెస్ట్‌కు నిరసనగా కోటలో ర్యాలీ



**కోట, మార్చి 3 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికి అమరావతిలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అయితే ఆ ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీ మహిళా నాయకులను పోలీసులు అరెస్టు చేయడానికి నిరసనగా మంగళవారం కోటలో వాకాడు, చిట్టమూరు, కోట మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ దమనవైఖరిని ఖండిస్తున్నట్లు జిల్లా అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పద్మలీల చెప్పారు.

## 13 వరకు చీడ పారుడు వ్యాధి నివారణ టీకా



**కోట, మార్చి 3 ప్రభాతవార్త :** కోట మండలంలో మేకలు, గొర్రెలకు ఈ నెల 13వ తేదీ వరకు చీడ పారుడు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు కోట మండలం విద్యానగర్ పశువైద్యాధికారి డాక్టర్ సిరాజ్‌ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మూడు నెలలకు పైబడిన జీవాలకు ఈ టీకాలు రైతుల ఇళ్ల వద్దకు వచ్చి ఉచితంగా వేస్తారని పేర్కొన్నారు. రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## చంద్రగ్రహణం కారణంగా దేవస్థానం మూత



**బిట్రగుంట, మార్చి 3, ప్రభాతవార్త :** బోగోలు మండలంశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9.00 గంటల నుండి రాత్రి. 7.30 గంటల వరకు ఆలయము మూసివేయడం జరిగిందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, కార్యనిర్ణాధికారి అరవ రాధాకృష్ణలు తెలిపారు. గ్రహణం కారణంగా భక్తులకు స్వామి వారి పునః దర్శనం మంగళవారం రాత్రి 7:30 నిమిషములు తర్వాత అనుమతించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కారణంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం రాత్రి 8:30 నిమిషాలకు జరిపినట్లు వారు తెలిపారు.

## ఇంటి పన్ను వసూళ్లపై తనిఖీలు



**కొడవలూరు, మార్చి 3 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటి పన్నుల వసూళ్లను కావలి డివిజన్ అభివృద్ధి అధికారి విజయకుమార్ మంగళవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని ప్రజలను కోరారు.వసూలు చేసిన పనులు ద్వారా గ్రామపంచాయతీలో అభివృద్ధి చెందని ఆయన అన్నారు.పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని పంచాయతీ కార్యదర్శినీ మరియు సిబ్బందికి ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు డిప్యూటీ ఎంపీడీవో శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, సిబ్బంది జకరయ్య పాల్గొన్నారు.

## ఆదూరుపల్లిలో బాణా సంచా విక్రయ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



**చేజర్ల మార్చి 3 ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బాణా సంచా విక్రయ కేంద్రాన్ని మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ విక్రయకేంద్రాన్ని సంగం సిఐ శ్రీనివాసులురెడ్డి, చేజర్ల తహసిల్దారు మస్తానయ్య,చేజర్ల ఎస్ఐ తిరుమలరావు ఫైర్ ఆఫీసర్‌లు కలిసి సంయుక్తంగా పరిశీలించారు.దుకాణంలో లైసెన్స్ పత్రాలు నిలువ పరిమితులు, అగ్నిమాపక పరికరాల లభ్యత, అత్యవసర నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలను తనీఖీ చేశారు. ప్రత్యేకంగా బాణా సంచా నిలువ విధానం, పేడులు పదార్థాల భద్రతా ప్రమాణాలు విద్యుత్ కనక్షన్లు, సురక్షిత స్దితి వంటి అంశాలపై అధికారులు ఆరా తీశారు. నిబంధనలకు విరుద్దంగా వ్యవహారిస్తు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని దుకాణదారుడికి సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసు రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## చంద్రగ్రహణంతో జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి

**- కామాక్షితాయి ఆలయం మూసి వేత**



**బుచ్చి మార్చి 3 ప్రభాతవార్త :** చంద్రగ్రహణం సందర్బంగా ఆగమశాస్త్ర నియమాలు మరియు ఆలయ సాంప్రదాయ విధానల ప్రకారం దేవస్థానంలోని సర్వదర్శనం,ఆర్జితసేవలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు తాత్కాలికంగా నిలిపివేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఆలయ మహా ద్వారాలు మూసి వేయబడినవి. గ్రహణం ముగిసిన అనంతరంశాస్త్రోక్తంగా శుద్ధి సంప్రోక్షణ మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 4 వ తేది ఉదయం ఆలయం యదావిధిగా భక్తులకు దర్శనార్ధం తిరిగి ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## పంటల రక్షణకు చీర కట్టిన చేను



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గ్రామాలలో పంట పొలాలకు పంటల రక్షణకు చీర కట్టిన పొలాలు రైతులు ఎంతో వ్యాయప్రయాసాలకు ఓర్చుకుని సాగు చేసిన పంట లను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు రైతులు ప్రతి నిత్యం పడరాని పాట్లు పడుతుంటారు. అందు లో భాగంగా పశువులు మూగజీవాలు అడవి జంతువుల భారి నుంచి కాపాడుకునేందుకు అలాంటి తరుణంలో పొలం చుట్టూ రంగు రంగుల పాత చీరలు అలంకరించటం ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా గండిపాలెం వెంగళరావు నగర్ గుడి నర్వ సున్నం వారి చింతల తదితర గ్రామాలలో రహదారులకు ఆనుకొని ఉన్న పొలాలు సాగు చేసిన పంట చుట్టూ అలాంటి అంధమైన చీరలు రెపరెపలాడుతున్నాయి. పొలం చుట్టూ ఆ చీరలు కడితే మూగజీవాలు అడవి జంతువులు రావని వాటి శబ్దానికి భయపడి మూగజీవాలు రావని రైతుల నమ్మకం వింత శబ్దాలతో పొలంలో ఉన్నట్టు ఉండారు అని ఆ పొలంలోకి మూగ జీవాలు రావని నమ్మకం.

## కొండ బిట్రగుంట లో నేడు రథోత్సవం తెప్పోత్సవం

**బిట్రగుంట మార్చి 3 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం రథోత్సవం సాయంత్రం తెప్పోత్సవం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి కార్యనిర్ణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు.

## హెల్మెట్‌పై ప్రత్యేక నిఘా.. ఎస్సై ఇంద్రసేనారెడ్డి



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి హైవే పై మంగళవారం ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఎక్కువగా ప్రమాదాలు జరుగుతు ఉండటంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించకపోతే చర్యలు తప్పవని అన్నారు. వాహనదారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. హైవేపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని అలాగే వెనక ముందు చూసుకోవాలని ఎదురొచ్చే వాహనాలు తప్పించుకోవాలని ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు వేరే వాహనానికి దారి ఇచ్చేటప్పుడు లైట్ కొట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా అంగన్‌వాడీలు మానవహారం



**వింజమూరు, మార్చి 3, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లో పరిష్కారం కోసం పోరాడుతున్న అంగన్‌శాడీ కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉక్కుపాదం మోపడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక బంగ్లా సెంటర్లో సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కరం కోసం పోరాడుతున్న కార్యకర్తల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలని ఇతర జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంత వరకు సబబమని అంగన్‌వాడీలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఐటీయు కన్వీనర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వేతనాలు పెంచాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తే అరెస్టులు చేస్తారంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా మొండివైఖరి వీడకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌శాడీ కార్యకర్తలు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సంజీవరాయుడి అంత్యక్రియలకు హాజరైన ఇస్కా



**జలదంకి, మార్చి3, ప్రభాతవార్త:** జలదంకి మండలం కర్కోలుపాళెంలో సోమవారం మృతిచెందిన వైసిపి సీనియర్‌నేత పెసల సంజీవరాయుడి అంత్యక్రియల్లో జలదంకి మండల వైసిపి అధ్యక్షుడు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.సంజీవరాయుడు అనారోగ్యంతో మృతిచెందాడు.విషయం తెలుసుకున్న మదన్‌మో హన్‌రెడ్డి,పార్టి నేతలు రఘురామి రెడ్డి, బాబుల్‌రెడ్డి,జంపాల మాల్యాద్రి,కసుకుర్తి మధు తదితరులు మంగళవారం కర్కోలుపాళెం వెళ్ళారు.మృతదేహంవద్ద నివాళుల లర్పించారు పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.సంజీవరాయుడి మృతి పార్టీకి తీరనిలోటని ఆవేదనవ్య క్తంచేశారు .మృతికిగల కారణాలను ఆయన తనయుడు రమేష్‌రెడ్డిని అడిగితెలుసుకొని ఓదార్చారు. ధైర్యంగ వుండాలని సూసించారు. మీకుటు ంబానికి పార్టి అన్ని విదాలుగ అండగ వుంటుందని చెప్పారు.

## ఏపిహంస ఆధ్వర్యంలో నాగేంద్ర ప్రసాద్‌కి సత్కారం



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఎనెల్ హాస్పిటల్స్ చైర్మన్ కే.దశరథ నాగేంద్ర ప్రసాద్‌ను మంగళవారం రాష్ట్ర హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్‌సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు శాలువాలుకప్పి, పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, విశ్రాంత ఉద్యోగులకు స్పెషలిస్టు వైద్యులచే ఉత్తమ మైన వైద్య సేవలు అందిస్తున్న ఎనెల్ హాస్పిటల్ సేవలు అభినందనీయమన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికిగురై ఐసియూలో జాయిన్ అయిన ఉద్యోగి అవర ఉషా డిఈఓకి ఉత్తమ వైద్యం అందించి బాగుచేయటం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగు లవైద్యం విషయంలో, వారి బిల్లుల విషయంలో , తమకు తోట్పాటును ఇస్తూ సేవలు అందిస్తున్న నాగేంద్ర ప్రసాద్‌కి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి హంస జిల్లాగౌరవ సలహాదారులు అరవ పరిమళ, నాయకులు ఎండి మజహరుల్ హుక్, మరళీకృష్ణ, గౌస్‌బాషా, మంజరి, నాగయ్య, సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎంపీటీసీని విస్మరించిన అధికారులు ఎలాంటి తీర్మానం లేకుండానే పనులు ప్రారంభం



**వెంకటాచలం, మార్చి 3, ప్రభాతవార్త :** దళిత ఎంపీటీసీ అనే కారణంగా ఎలాంటి,సమాచారం పంచాయతీ తీర్మానం, గ్రామసభ,లేకుండా గ్రామములో ఎంపీటీసీ నిధులు దుర్వినిగానికి పాల్పడుతున్నారని నిడుగుంటపాలెం ఎంపీటీసీ ప్రవళిక ఆరోపించారు. దళిత మహిళ ఎంపీటీసీ అనే కారణంతో నాకు ఇప్పుడు వరకు ఎంపీటీసీ నిధులు సంబంధించి ఎలాంటి సమాచారం గానీ లేకుండా గ్రామంలో నాయకులు పనులు చేపడుతున్నారని, దీనిపై మండల అధికారులకు సమాచారం ఇచ్చిన నాకు న్యాయం చేయటం లేదని దళిత ఎంపీటీసీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని నిలుగొండపాలెం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు ఇప్పటివరకు మండల అధికారులు గానీ స్థానిక గ్రామ నాయకులు గానీ ఎంపీటీసీ గ్రాండ్ కింద నిధులు మంజూరు అనే విషయం తనకు తెలియదని నాకు ఎలాంటి సంబంధం లేకుండా నా సంతకం లేకుండా నా గ్రాండ్ లో పనులు చేయటం ఏమిటని ప్రశ్నించారు. నిరుగంటపాలెం స్మశానంలో పనులు చేస్తుండగా మంగళవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి పనులను పరిశీలించి తనకు తెలియకుండా గ్రామములో ఇలాంటి గ్రామసభ లేకుండా,స పంచాయతీ తీర్మానం లేకుండా, పనులు చేయటం ఏమిటి ప్రశ్నించారు. పనుల విషయంపై అధికారులు ఇప్పటికే సమాధానం అడిగిన నాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఆలోచించి గ్రామసభ నిర్వహించి ఎంపిటిసి గ్రాండ్ సంబంధించిన వివరాలు తెలియజేయాలని లేని పక్షంలో నేను జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయకపోతే కఠిన చర్యలు



**బిట్రగుంట, మార్చి 3, ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 31వ తేదీలోగా ఇంటి పన్ను బకాయిలు నూటికి నూరు శాతం వసూలు చేయకపోతే సంబంధిత పంచాయతీ, సచివాలయ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.బోగోలు మేజర్ పంచాయతీలో మంగళవారం ఇంటి పన్ను బకాయిల వసూలును ఆయన తని చేశారు ఈ సందర్భంగా"ప్రభాతవార్త"తో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో 43 లక్షల రూపాయలు ఇంటి పన్ను బకాయిలు వసూలు కావాల్సి ఉందని, బోగోలు మేజర్ పంచాయతీలో 19 లక్షల రూపాయలు బకాయిలు పేరుకుపోయాయి అన్నారు.అన్ని గ్రామ పంచాయతీల్లో బకాయిల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని పంచాయతీ సచివాలయ కార్దు దస్తులు కూడా వసూలులో శ్రద్ధ కనపర్చకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# కన్నుల పండుగగా శ్రీవేణుగోపాలస్వామి వారి రథోత్సవం





**బుచ్చి మార్చి 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో జరుగుతున్న శ్రీరుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి రథోత్సవం కన్నులపండగగా జరిగింది. రథోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొదట విశ్వక్సేన పూజ, వాస్తుహోమం, రథంగహోమం, బలిహరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదేవేర్లతో ఉన్న స్వామి వారిని రథాదరుడ్నిచేశారు. రథాన్ని పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు మేళ్ల చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని టెంకాయలు కొట్టి, రథం కింద గుమ్మడికాయలు ఉంచి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా బొమ్మ వెంటసుబ్బారెడ్డి బ్రదర్స్ మరియు బొమ్మ శ్రీనివాసులురెడ్డి, బొమ్మ శ్రీహరిరెడ్డి వ్యవహరించారు. కోలటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఆలయాలు మూసివేత



**గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, కోదండ రామ స్వామి, ఆలఘనాథ స్వామి, చెన్నకేశవ స్వామి, మూల స్థానేశ్వర స్వామి, ఆలయాలను మంగళవారం చంద్ర గ్రహణం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేశారు. గ్రహణం ముగిసిన అనంతరం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, పుణ్యవచనం వంటి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా గూడూరు రూరల్ పరిధిలోని పలు ఆలయాలను అర్చకులు చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసి వేశారు.

## రైల్వే స్టేషన్‌లో ఫుడ్ విక్రయదారులకు అవగాహన



**గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** గూడూరు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ వద్ద ఫుడ్ విక్రయాలు చేసే వ్యక్తులతో గూడూరు పట్టణ, రెండో పట్టణ పోలీస్‌లు, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ శాఖలు సంయుక్తంగా ఫుడ్ విక్రేతలకు అవగాహన కల్పించారు. ఫుడ్ విక్రేతలకు అత్యవసర నంబర్లు జి.ఆర్.పి. , ఆర్.పి.ఎఫ్ హెల్ప్‌లైన్ 112 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌లకు తక్షణమే సమాచారం అందించాలన్నారు. పిల్లలు ఒంటరిగా తిరుగుతున్నా, మహిళలపై వేధిం పులు గమనించినా వెంటనే తెలియజేయాలని, అలాగే అనుమానాస్పదంగా మద్యం సేవించి ప్రయా ణికులతో గొడవ చేసే వ్యక్తులు, గంజాయి, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, అనుమానాస్పద పార్సెల్స్ వంటి నిషేధిత వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిచయం లేని వ్యక్తులు స్టాల్ వద్ద ఎక్కువసేపు ఉండటం లేదా అనవసరంగా సమాచారం అడిగితే జాగ్రత్తగా ఉండాలని, ఫుడ్ విక్రేతలు శుభ్రత పాటిస్తూ లైసెన్స్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సీఐలు శేఖర్ బాబు, శ్రీనివాస్, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారికేల్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**ముత్తుకూరు, మార్చి 3, ప్రభాతవార్త :** రికేలపల్లి గ్రామంలో అదాని కృష్ణపట్నం పోర్ట్ అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో 187 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విద్యాసరణ్ రెడ్డి, డాక్టర్ సూర్య అపోలో హాస్పిటల్స్, నెల్లూరు అదానీ ఫౌండేషన్ నుండి చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ సిహెచ్. సుదర్శన్ రెడ్డి, ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా రోగులను పరీక్షించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## హియరింగ్ సంరక్షణపై అవగాహన



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త – వైద్యం :** ప్రపంచ హియరింగ్ దినోత్సవాన్ని పురస్క రించుకుని నెల్లూరులోని మెడికవర్ హాస్పిట ల్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీల నుండి క్లాస్ రూమ్‌ల వరకు అందరికి హియరింగ్ సంరక్షణ అనే అంతర్జా తీయ థీమ్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెవులు ఆరోగ్యం ఎందుకు ముఖ్యమో, హియరింగ్ లోపాలు ఎలావస్తాయి, వాటిని ఎలా గుర్తించాలి అనే విషయాలను సులభమైన భాషలో వివరించారు. మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు, సీనియర్ ఈఎన్‌టీ నిపుణులు డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ హియరింగ్ సమస్యలు కేవలం వృద్ధులకే వస్తాయని అనుకోవడం తప్పు. చిన్న పిల్లలు, యువత, ఉద్యోగులు– అందరికి ప్రమాదం ఉంది. ముఖ్యంగా హెడ్ ఫోన్లు ఎక్కువ సేపు ఉపయోగించడం, అధిక శబ్దంలో సంగీతం వినడం, శబ్ద కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో పని చేయడం వంటి కారణాలతో హియరింగ్ లోపాలు పెరుగుతున్నాయన్నారు. అలాగే ఆయన కొన్ని ముఖ్య సూచనలు చేశారు. పిల్లలు పలుమార్లు పిలిచినా స్పందించకపోతే వెంటనే పరీక్ష చేయించాలి. టీవీ లేదా మొబైల్ శబ్దం ఎక్కువగా పెట్టుకోవడం హియరింగ్ లోపానికి సంకేతం కావచ్చు. చెవిలో నొప్పి, మోత, వినికిడి తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. 60–60 నియమం పాటించాలి(60 శాతం శబ్ద స్థాయిలో రోజుకు 60 నిమిషాలకు మించకుండా వినడం) కార్యక్రమంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక హియరింగ్ పరీక్షలు(ఆడియోమెట్రీ, టైంపానోమెట్రీ) అవసరమైన చికిత్సా విధానాల గురించి వివరించారు. చిన్న పిల్లల కోసం ప్రత్యేక హియరింగ్ స్క్రీనింగ్ సదుపాయాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి కనీసం ఒక సారి హియరింగ్ పరీక్ష చేయించుకోవాలని, సమస్యలను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని వైద్యులు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

## గుంత పూడ్చివేత

**– (ప్రభాతవార్త కథనానికి స్పందన)**



**వింజమూరు, మార్చి 3, ప్రభాతవార్త :** వింజమూరు బీసీ కాలనీలో నీటి సరఫరా పైపు వాల్వ్ పగిలిపోగా దాన్ని మరమ్మ త్తులు చేసేందుకు గుంట తీశారు. మరమ్మత్తులు చేసి గుంట పూడ్చకుండా వెళ్ళిపోయారు. ఈ విషయంపై వార్త దినపత్రికలో 'మరమ్మత్తులు చేశారు.. గుంత పూడ్చడం మరిచారు' అనే కథనం రాగా అందుకు స్పందించిన పంచాయతీ అధికారులు వెంటనే ఆ గుంటను సిమెంటు వరలతో పూడ్చి వేసి వరలపై మూత బండ వేయడంతో ప్రజలకు వాహనాలకు పాఠశాలకు వెళ్లే వారికి ఇబ్బంది కలగకుండా చేశారు. దీంతో సమస్య పూర్తి స్థాయిలో తీరిపోయింది. పంచాయతీ ఈవో కే.రామారావు మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యంగా ఉన్న సమస్యను తీర్చి వేసినట్లు ఆయన తెలిపారు.

## నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక రేడియేషన్ ఆంకాలజీ చికిత్సలు



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, క్యాన్సర్ రోగులకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను అందిస్తోంది. ఇక్కడ అందుబాటులో ఉన్న అత్యాధునిక రేడియేషన్ టెక్నా లజీలు క్యాన్సర్ గడ్డలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్మూలించడమే కాకుండా రోగి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయని మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ ఏ.లోకేశ్వరి తెలిపారు.

**అందుబాటులో ఉన్న ప్రధాన చికిత్సా పద్ధతులు:** వీఎంఏటీ రాపిడ్ ఏఆర్‌సీ ఇది విప్లవాత్మకమైన సాంకేతికత. సాధారణ రేడియేషన్ చికిత్సకు పట్టే సమ యం కంటే ఇది చాలా వేగంగా(కేవలం 2–5 నిమిషాల్లో) పూర్తవు తుంది.

**ఐజీఆర్‌టీ(ఇమేజ్– గైడెడ్ రేడియేషన్ థెరపీ):** ప్రతి రోజు చికిత్సకు ముందు ఇమేజింగ్ ద్వారా క్యాన్సర్ గడ్డయొక్క ఖచ్చితమైన స్థానాన్ని గుర్తిస్తారు. దీని వల్ల రేడియేషన్ కిరణాలు లక్ష్యం తప్పవు.

**ఐఎంఆర్‌టీ(ఇంటెన్‌సిటి మాడ్యులేటెడ్ రేడియేషన్ థెరపీ):** ఈ పద్ధతిలో రేడియేషన్ తీవ్రతను కణితి ఆకృతికి అనుగుణంగా మార్చుతారు. దీనివల్ల చుట్టు పక్కల ఉన్న ఆరోగ్యకరమైన అవయవాలకు ఎటువంటి నష్టం కలగదు.

**ఎస్‌బీఆర్‌టీ అండ్ ఎస్‌ఆర్‌ఎస్:** ఆపరేషన్ అవసరం లేకుండానే, చాలా తక్కువ సిట్టింగ్స్‌లో అధిక శక్తివంతమైన రేడియేషన్‌ను నేరుగా క్యాన్సర్ కణాలపైకి పంపే అడ్వాన్స్‌డ్ పద్ధతి.

**వైద్యుని మాట:** క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ ఇప్పుడు కేవలం వ్యాధిని నయం చేయడమే కాకుండా రోగి జీవన నాణ్యతను కాపాడటంపై కూడా దృష్టి పెడుతోంది. నెల్లూరు మెడికవర్‌లో మేము ఉపయోగిస్తున్న వీఎంఏటీ మరియు ఐజీఆర్‌టీ వంటి అత్యాధునిక సాంకేతికతలు, ఆరోగ్యకరమైన కణజాలానికి ఎటువంటి హానీ కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలనే నిర్మూలించడానికి మాకు సహాయపడుతున్నాయి. సరైన సమయంలో సరైన సాంకేతికతను వాడటమే క్యాన్సర్ విజేతగా నిలవడానికి కీలక మార్గం. మెడికవర్ హాస్పిటల్స్‌లో 24/7 అత్యవసర సేవలు, అత్యాధునిక డే– కేర్ కీమోథెరపీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అధునాతన చికిత్సల వల్ల దుష్ప్రభావాలు తక్కువగాఉండి, రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

## మహిళా సాధికారత సాధనే మాల లక్ష్యం




**కావలి, మార్చి03ప్రభాతవార్త :** మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా మహిళందరూ పనిచేయాలని కావలి ఉమెన్ ఫోర్స్ అధ్యక్షురాలు చాకలికొండ శారద, కలయక విజ్ఞాన కేంద్రం కన్వీనర్ జి. లావణ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌నందు మంగళవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందుగా అంటే మార్చి 7వ తేదిన నేటి సమాజంలో మహిళా సాధికారత, సవాళ్ళు అనే అంశంపై మహిళలకు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోటీల్లో బాల, బాలికలు, మహిళలు, పురుషులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మహిళా దినోత్సవం రోజున ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు ఈ నెంబర్‌లకు 9440757799, 9290445693 లకు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నేటి పరిస్థితులలో కూడా మహిళల పట్ల వివక్ష కొనసాగడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేసారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా ఈ వివక్ష కొనసాగడం దారుణమన్నారు. ఈ సమావేశంలో కావలి ఉమెన్ ఫోర్స్ కో కన్వీనర్ ఎస్‌కె ఫాతిమా, ఈసి మెంబర్ కె. కవిత, కలయిక విజ్ఞాన కేంద్రం సభ్యులు రజనీకాంత్, ఎస్‌కె దస్తగిరి తదితరులన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు క్రాష్

**- ఏఇ అరవింద్**



**కోట, మార్చి 3 ప్రభాతవార్త** వేసవి వచ్చేసింది. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యుఎస్) ఆధ్వర్యంలో క్రాష్ పథకాన్ని చేపట్టారు. ఇది 15వ తేదీ వరకు కొనసాగుతుంది. దీని ద్వారా గ్రామాల్లోని చేతి పంపులు, బోర్లు, రక్షిత నీటి ట్యాంకులను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులకు గురైన వాటిని గుర్తిస్తారు. వీటిని తక్షణమే వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడతారు. కోట మండలంలో 316 చేతిపంపులు ఉన్నాయి. అందులో 32 చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయి. కేశవరం, తిన్నెలపూడి, కోట, తదితర గ్రామాల్లో మరమ్మతులకు గురైన చేతిపంపులను బాగు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్ 'ప్రభాతవార్త'కు తెలిపారు. వీటిని బాగు చేయడానికి 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగిస్తారు. మండలంలో ఎక్కడైనా చేతి పంపులు పనిచేయకపోతే మండల పరిషత్ కార్యాలయానికి సమాచారం అందించాలని, సిబ్బంది వచ్చి వాటిని బాగు చేసి వినియోగంలోకి తీసుకొస్తారని ఏఇ అరవింద్ తెలిపారు.

## వాల్మీకి రామాయణం హిందు ధర్మానికి మూలస్థంభం




**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం హిందూ ధర్మానికి మూలస్థంభం లాంటిదని కమలానంద భారతి స్వామీజీ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో రామతీర్థస్వామి 97వ జయంతిని పురస్కరించుకుని శ్రీమత్ రామాయణ పారాయణాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపడుతున్నారు. ఈ సవందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రామాయణం శ్రీరాముని కథ, ధర్మ ప్రవర్తన ఏడు కాండాల్లో 24వేల శ్లోకాలతో కూడిన మహత్తర కావ్యం అన్నారు. రామాయణం కేవలం కథ కాదని, మానవుడు ధర్మమార్గంలో ఎలా నడవాలో తెలిపే మార్గదర్శి అని తెలిపారు. రామాయణం భారతీయ వాఙ్మయంలో ఆది కావ్యంగానూ దానిని రచించిన వాల్మీకి మహా ముని ఆది కవిగానూ సుప్రసిద్ధమన్నారు. వాల్మీకి రచించిన రామాయణంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ముఖ్యమైన ఇతిహాసంగా నిలిచిపోయిందన్నారు. ఈ రామాయణంలో సీతారాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు, రావణుడు వంటి పాత్రల్లో ఆదర్శమానవుడుగా శ్రీరామచంద్రుడు ఎలా జీవించాలో చూపే ఒక మహత్తర కావ్యం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో శారద చిన్మయం సంబంధించి సత్యాత్మనంద సరస్వతి స్వామి, సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామీజీ, పురుషోత్తమ తీర్థ స్వామీజీ పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు. అనంతరం పెద్ద ఎత్తున ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమంలా జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త–విద్య :** జనసేన పార్టీ చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఉద్యమంలా సాగుతుంది. ఇందులో భాగంగా నెల్లూరు నగరం లోని8వ డివిజన్‌లో మంగళవారం స్థానిక జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గుర్రం కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నాయకులు గుర్రం కిషోర్ బాబు మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్రటిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో లక్ష ఉద్యమి సభ్యత్వనమోదును చేయటమే లక్ష్యంగా పాటుపడుతున్నామన్నారు . ఇందులో భాగంగా తమ డివిజన్‌లో ప్రజల నుండి భారీ స్పందన రావటం సంతోషంగాఉందన్నారు. ఉద్యమి నమోదు చేసుకున్న వారికి 5లక్షల ప్రమాద బీమా కూడా లభిస్తుందన్నారు. అందరూ తమని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, నాయకులు ఏటూరి రవికుమార్, కారంపూడి కృష్ణారెడ్డి, మేకల ప్రసాద్ యాదవ్, గుత్తిశ్రీకాంత్, పేనేటిశ్రీకాంత్, పార్టీ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, నందిని, మనోజ్, ప్రశాంత్, కళ్యాణ్, నాగేంద్ర, నరేంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాధుని ఆలయ కమిటిలో అన్యమతస్తులని తొలగించాలి



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త–విద్య :** ఎంతో చరిత్ర కలిగిన తల్పగిరి రంగానాధస్వామి ఆలయ ఉత్సవ కమిటీలో ఉన్న అన్యమతస్తులను వెంటనే తొలగిం చాలని చత్రపతి శివాజీ సేన అధ్యక్షులు మురళీ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కోవూరు జనార్ధనరెడ్డికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈసికి నేడు వినతి పత్రం ఇవ్వటం జరిగిందన్నారు. లక్షల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రంగనాధుని ఆలయ ఉత్సవ కమిటీలో అన్యమతస్తులను నియ మించడం విచారకరమన్నారు. దేవాదాయశాఖ నిర్లక్ష్యానికి ఇదిప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణలు ప్రాతి నిత్యం వహిస్తున్న జిల్లాలో ఇలాంటి అపచారం జరగటం బాధాకరమన్నారు. 24 గంటల్లో అన్యమతస్తలను కమిటీ నుండి తొలగిం చాలని లేకంటే రథోత్సవం నాడు ఆందోళన చేపడతామని హెచ్చరరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ శ్రీనివాస్, బాలాజీ, మోహన్, విజయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక వికలాంగుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త–విద్య :** శారీరక వికలాంగుల ద్యోగుల సమస్యలను పరిష్కరించాలని శారీక వికలాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారంనగరంలోని స్థానిక దర్గామిట్టలోని మున్సిపల్ హైస్కూల్‌లో సంక్షేమసంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు జి.కోదం దరామయ్య మాట్లాడుతు 2016 ఆర్‌పిడబ్ల్యూడి యాక్ట్ మేరకు జిల్లాస్థాయి అడ్వైజరీబోర్డులో శారీరక వికలాంగులకు అవకాశం కల్పించాలన్నారు. జీఓ నెంబర్138 ,26 ను అమలుచేయ్యాలన్నారు. జిల్లాలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగులు అధికారులను కలసుకునే విధంగా ర్యాంపులు ఏర్పాటుచేయ్యాలని కోరారు. అలాగే పిఆర్‌సిలో2నుండి 6వేలకు అలవెన్స్‌ను పెంచాలని, సరదన్ సర్టిఫికేట్‌ను పర్మినెంట్ సర్టిపికేట్‌గా ర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు పి.నాగమణి, పెంచల నరసింహులు, రియాజ్, కే.శీనయ్య, మృదుల, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ప్రసన్న



**విడవలూరు ,మార్చి 3 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని నెల్లూరు ఆయన నివాసంలో మండలం దంపూరు గ్రామానికి చెందిన నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేళ్ల శీనయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి, వైకాపా ఎస్సీ సెల్ కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు అనపల్లి ఉదయ భాస్కర్, బుచ్చంగారి తిరుపతి, కొండలపూడి శ్రీనివాసులు రెడ్డి, కొట్టే మల్లికార్జున్, మాణిక్యాల శ్రీనివాసులు, తలారి భాస్కర్, పర్వతూరు శ్రీనివాసులు, గుంజి పెంచల బాబు తదితరులు పాల్గొన్నారు

# దుంపల కాలువకు ఎట్టకేలకు మోక్షం

**– ఎమ్మెల్యే చొరవతో తొలగిన ఆక్రమణలు**





**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు చెరువుకు సంబంధించి దుంపల కాలువ గత దశాబ్దాల కాలంగా గెలిచిన ఏ నాయకుడు కూడా దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. దీంతో గతంలో పంట కాలువగా ఉన్న ఈ దుంపల కాలువ నానాటికి ఆక్రమణలకు గురై చిన్నపాటి మురుగు కాలువగా మారిపోయింది. ఫలితంగా ఏమైనా భారీ వర్షాలు కురిస్తే కొత్తూరు, కోనేటి కయ్యలు, శాంతినగర్, హాలు వీధి తదితర ప్రాంతాల్లో వర్షపునీటితో నిండిపోయే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కోనేటికయ్యలు పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పార్టీ నాయకులు ప్రజలు దుంపల కాలువ గురించి విశదీకరించారు. దీంతో ఎమ్మెల్యే రెవెన్యూ , ఇరిగేషన్, సర్వే అధికారులు సూచనలు ఇచ్చి ఈ దుంపల కాలువకు పూర్తిస్థాయిలో సర్వే చేయించి ఆక్ర మణలు తొలగించి కాలువకు పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యం లో ఇటీవల రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు దుంపల కాలువకు సర్వే చేయించి ఆక్రమణలు గుర్తించి మా ర్కింగ్ కూడా చేపట్టారు. దీంతో మంగళవారం నుంచి ఈ దుంపల కాలువకు పూర్వ వైభవం తెచ్చేలా ప్రొక్లెంయిన్‌తో పనులు ప్రారంభం అయ్యాయి. టీడీపీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్‌లు గాదిరాజు అశోక్‌కుమార్, ఇంతా మల్లారెడ్డి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఆస్పత్రి అడ్వైజరీ కమిటీ సభ్యులు మల్లికార్జునరెడ్డిలు దగ్గరుండి వారి పర్యవేక్షణలో దుంపల కాలువకు పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో కోవూరు ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.